మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం
10 సెప్టెంబర్ 2026

పేజీలు : 4

@mvaartanews

www.mivaartanews.com


# కామాంచికల్ గ్రామంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ.






**ఖమ్మం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామాంచికల్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఘనంగా ఆవిష్కరించబడింది. 1709లో ఢిల్లీ మొఘల్ సామ్రాజ్యంలో నెలకొన్న రాజకీయ అల్లకల్లోలాన్ని ఆసరాగా చేసుకుని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చారిత్రాత్మక గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని తెలంగాణను పాలించిన మహనీయుని చరిత్రకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమర్గాని వెంకటేశ్వర్లుగౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బడపట్ల వెంకన్నజిల్లా అధ్యక్షులు, డా. రాజశేఖర్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, పోతగాని కృష్ణారావు, బండి నగేష్, గండి రవి పాల్గొన్నారు.అలాగే కామాంచికల్ సొసైటీ చైర్మన్ అంతుల లక్ష్మీనారాయణ, గౌడ సంఘ పెద్దలు గాడేపల్లె ఉపేందర్, పల్లె నరసింహరావు, సహాయ కార్యదర్శులు యాసరపు రాములు, బోయినపల్లి శ్రీను గౌడ్ మొక్క మల్లయ్యతో పాటు గ్రామ గౌడ సంఘానికి చెందిన సుమారు 150 మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏపీ సీఎం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా బ్లాక్ డే కొవ్వొత్తులతో నిరసన.





**ఖమ్మం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నేటికి మూడేళ్లు అయిన సందర్భంగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ పిలుపుమేరకు నిజం గెలిచింది అనే పేరుతో సాయంత్రం 6 గంటలకు పార్టీ కార్యాలయం ముందు దీపాలు వెలిగించడం జరిగింది, అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి రోడ్డు మార్గంలో కోర్టుకు తీసుకెళ్లారు. 53 రోజుల పాటు అక్రమంగా జైల్లో బంధించారు. చంద్రబాబుకి కోర్టు, ఈడీ క్లీన్ చిట్ ఇచ్చింది. నేడు నిజం గెలిచింది పేరుతో పార్టీ కార్యాలయాలు ఇళ్లు, బూత్ లెవల్ లో 53 దీపాలు వెలిగించి. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను బ్లాక్ డే గా కొవ్వతులతో నిరసన నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, మందపల్లి రజిని, లావణ్య, పెనుగొండ ఉపేందర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, కొలికొండ మురళి, నాగండ్ల లక్ష్మణ్, ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, తాళ్లూరు నరేష్, వేపూరి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 76 ను రామవరంప్రాంతానికి కు వర్తింప చేయాలి.

- ప్రభుత్వం ఇచ్చిన జీవోలను తిరస్కరిస్తున్న సింగరేణి యాజమాన్యం.
- సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య.



**కొత్తగూడెం సెప్టెంబర్ 09 మీ వార్త ఆర్ సి:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల గృహ నిర్మాణం కోసం జారీ చేసిన జీవో నెంబర్ 76 రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో పాటు సింగరేణి కాలరీస్ కంపెనీ ఉన్న ప్రాంతాలకు కూడా వర్తింప చేయాలని కొత్తగూడెం సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు, ఈ ప్రాంతాన్ని నమ్ముకొని వేలాదిమంది జీవనం కొనసాగిస్తున్నారని 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి ప్రాంతం ముత్తాతలు, తాతలు, తండ్రులు, సింగరేణి కార్మికులకు విధులు నిర్వహించి ప్రాంతంలో మరణించిన వారి కుటుంబాలు ఈ ప్రాంతంలో వారి వారసులు జీవిస్తున్న నేపథ్యంలో సొంత ఇల్లు కట్టుకునే అవకాశం లేకుండా సింగరేణి యాజమాన్యం దౌర్జన్యంగా ప్రవర్తిస్తుందని కట్టిన ఇళ్లను కూల్చివేస్తుందని చిన్న రేకుల షెడ్ వేసుకున్న అభ్యంతరాలు వ్యక్తపరుస్తుందని ఇలాంటి దుర్మార్గమైన చర్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన జీవో నెంబర్ 76 ను ఈ ప్రాంతానికి పూర్తిగా వర్తింపజేసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఈ ప్రాంతాన్నే నమ్ముకుని బ్రతుకుతున్న రోజు కూలీలుగా పని చేస్తున్న కార్మికులకు ఆటో డ్రైవర్లకు వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు సొంత ఇల్లు నిర్మించుకోవడానికి సహకరించాలని ఈ సందర్భంగా కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. రామవరం బ్రాంచ్ అత్యవసర సమావేశంలో పాల్గొన్న కంచర్ల జమలయ్య మాట్లాడుతూ.. చట్టం ఎవరికైనా సమానమేనని ఒక ప్రాంతంలో ఒక మాదిరిగా ఇంకో ప్రాంతంలో ఇంకో మాదిరిగా ఉండకూడదని సింగరేణి యాజమాన్యం కూడా మానవత దృక్పథంతో ఆలోచించి గృహ నిర్మాణాలకు సహకరించాలని కంచర్ల జమలయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మద్రి గోపికృష్ణ, రామవరం టూ టౌన్ పరిధి ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల ముల శ్రీనివాస్, ఆరు డివిజన్ల కార్యదర్శి మండల రాజేశ్వరరావు లు పాల్గొన్నారు,

# బర్లగూడెం లో పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు.

- రైతులు పశువులకు సమ తుల్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి.
- కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగులు.



**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల గుర్తింపు, పరీక్షలపై ప్రత్యేక శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, రైతులకు పశువుల ఆరోగ్యం, పునరుత్పత్తి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సంబంధిత సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే గర్భధారణ శాతం పెరగడంతో పాటు,పశువుల పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పశువులకు సమతుల్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని రైతులకు సూచించారు. వ్యాధులను సకాలంలో గుర్తించి చికిత్స చేయించడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, పాల ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. శిబిరంలో పశువులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, రైతులకు తగిన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో ఎన్.వెంకటేశ్వర్లు, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్ పాల్గొనగా, గోపాల మిత్రులు నాగు, లక్ష్మయ్య, ధర్మ శిబిరం నిర్వహణలో సహకరించారు.


## కామాంచికల్ గ్రామంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ.

**ఖమ్మం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామాంచికల్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఘనంగా ఆవిష్కరించబడింది. 1709లో ఢిల్లీ మొఘల్ సామ్రాజ్యంలో నెలకొన్న రాజకీయ అల్లకల్లోలాన్ని ఆసరాగా చేసుకుని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చారిత్రాత్మక గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని తెలంగాణను పాలించిన మహనీయుని చరిత్రకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమర్గాని వెంకటేశ్వర్లుగౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు,బడపట్ల వెంకన్నజిల్లా అధ్యక్షులు, డా. రాజశేఖర్ గౌడ్, ఉడుగు శ్రీనివాస్ గౌడ్, పోతగాని కృష్ణారావు, బండి నగేష్, గండి రవి పాల్గొన్నారు.అలాగే కామాంచికల్ సొసైటీ చైర్మన్ అంతుల లక్ష్మీనారాయణ, గౌడ సంఘ పెద్దలు గాడేపల్లె ఉపేందర్, పల్లె నరసింహరావు, సహాయ కార్యదర్శులు యాసరపు రాములు, బోయినపల్లి శ్రీను గౌడ్ మొక్క మల్లయ్యతో పాటు గ్రామ గౌడ సంఘానికి చెందిన సుమారు 150 మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## వేదాత్రిక, దమరుతికకు ఘనంగా చెవులు కుట్టే వేడుక.

- సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మేనమామ తోటపల్లి జయంతి.




**చర్ల సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని శ్రీ సమ్మక్క--సారక్క ఎదురు గుట్టల సమీపంలో బుధవారం ఉద్ధవోలు త్రినాథులు (లేటు), సీతారత్నం దంపతుల తనయుడు సత్యనారాయణ రామ్, ఆయన సతీమణి సంయుక్త దంపతుల కుమార్తెలు వేదాత్రిక, దమరుతికలకు చెవులు కుట్టే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను చిన్నారుల మేనమామ తోటపల్లి జయంతి, తాతయ్య రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మేనమామకు నూతన వస్త్రాలను సమర్పించి కుటుంబ సంప్రదాయాలను పాటించారు. అనంతరం బంధుమిత్రుల కోసం భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శుభకార్యానికి తాతయ్యలు, అమ్మమ్మలు, నానమ్మలు, అక్కలు, బావలు, పిన్నులు, బాబాయిలు, మామయ్యలు, అత్తయ్యలు, అన్నయ్యలు, వదినలు తదితర కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులు వేదాత్రిక, దమరుతికలను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యుల ఆత్మీయత, ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ వేడుకతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. చిన్నారుల భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

## వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఆన్లైన్ చేసుకోవాలి.

- కామేపల్లి ఏవో తారా దేవి.



**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం లో వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఆన్లైన్ చేసుకోవాలని ఏవో బి. తారా దేవి బుధవారం కోరారు. ప్రభుత్వం జారీ చేసిన సూచనల మేరకు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి యల్ 44(సిద్ది ) కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం 7715, జై శ్రీరామ్ రకాలు వరి సాగు చేసిన రైతులు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. విత్తనాలు కొనుగోలు చేసిన షాప్ కి వెళ్లి రసీదు చూపి వారితో రైతులు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.కొందరు రైతులు సొంత వడ్లనే వేసుకున్నా వారు,ఇతర రైతుల వద్ద కొనుగోలు చేసిన వారు, బయట జిల్లాలో కొనుగోలు చేసిన వారు, కె వి కె ల వద్ద కొనుగోలు చేసిన వారు, విత్తన షాప్ ల వద్ద కాకుం డా ఇంకా ఎక్కడైనా కొనుగోలు చేసిన రైతులు, బిల్ లేకుండా ఇంకా ఎక్కడై నా పైన తెలిపిన 7 రకాలు వేసిన వారు మాత్రమే సెల్ఫ్ డిక్లరేషన్ 100 రూపాయలు బాండ్ పేపర్ మీద రాసి, పాసుబుక్, ఆధార్ కార్డు జత పరిచి ఏఈఓ లకు అందజేస్తే వారు ఆన్లైన్ చేస్తారు అన్నారు. మండలం లో వరి పంట 7 రకాలు సాగు చేసిన రైతులు గురువారం లోగా ఆన్లైన్ చేసుకోవాలని కోరారు. రైతులకు బిల్ ఉంటే 100 బాండ్ పేపర్ అవసరం లేదని, కొనుగోలు చేసిన డీలరే వారివి ఆన్లైన్ చేస్తారని తెలిపారు. బిల్ లేని వారివి మాత్రమే ఏ ఈ ఓ లు ఆన్లైన్ చేస్తారని ఆమె తెలిపారు.

## జోగ్గూడెం లో శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్ తొలగింపు.



**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్ ను బుధవారం తొలగించారు.రెండో వార్డులో ఉన్న ఆ వాటర్ ట్యాంక్ ను సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ జరపల అనిత గణేష్,బీజేపీ రెండో వార్డు మెంబర్ ధరావత్ బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు హట్కర్ శంకర్ నాయక్, బానోత్ భీమ, బానోతు రవీందర్, అరుణ, శాంతి, భారతి, కేశ్లీ, మాంగని, అజ్మీర లాల, అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో శతాధిక కవిసమ్మేళనం.



**భద్రాచలం సెప్టెంబర్ 09 మన మీ వార్త:** భద్రాచలం సెప్టెంబర్ 20 వ తేది ఆదివారం రోజు స్థానిక స్థానిక పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల లో 176 వ శతాధిక కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధికార ప్రతినిధి వరలక్ష్మి సాయిరాం తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణం లో జరిగిన శ్రీశ్రీ కళావేదిక సన్నాహక కమిటీ సమావేశం లో ఆమె మాట్లాడారు.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో దేశ వ్యాప్తంగా 200పైగా కవులు పాల్గొననున్నారని పేర్కొన్నారు.అంతర్జాతీయ సీఈఓ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరిభూషణం, ఫ్లానింగ్ అధికారి డా. పార్థసారధి నేత్రుత్వం లో ఈ కవిసమ్మేళనం అత్యంత వైభవం గా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కవి సమ్మేళనం లో పాల్గొనే కవులను శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించి, మెమెంటో ఇవ్వడం తో పాటు అక్షర కిరీటి బిరుదు ను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కవి సమ్మేళనం లో పాల్గొనే వారు 9182613680, 9346078988 వాట్సాప్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి సి. జకర్య, శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర సమన్వయ కర్త సురేష్ బాబు, తోటమళ్ళ, జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మణ్ కుమార్, జిల్లా ప్రతినిధి ఎర్రంశెట్టి పూర్ణిమ లు పాల్గొన్నారు.

## ముచ్చర్ల లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.



**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో లబ్ధిదారులకు బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.స్థానిక డీలర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి, ఉప సర్పంచ్ ఉమా, జి పి ఓ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్స్ ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం.

**– ఐటీడీఏ పీవో బి రాహుల్.**

భద్రాచలం సెప్టెంబర్ 09 మన మీ వార్త:



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ రాజేంద్రనగర్లోని గిరిజన ఐఏఎస్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు శ్రీరామ్స్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (శ్రీరామ్స్ ఐఏఎస్ కోచింగ్) సంస్థ సహకా రంతో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ష్ట్రజూం://షవశ్రీట్ఘుతీవ.ంతీఅత్ఘుఎంఖుం.ఆశీఎ వెబ్ సైట్ లో లాగిన్ అయ్యి పేర్లు, వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్, ఆప్టిట్యూడ్ పరీక్షల ద్వారా ఎంపిక ఎంపిక చేస్తారని, దరఖాస్తుదారుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలు మించకూడదని ఆయన అన్నారు. ఈ నెల 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలుపుతూ మరిన్ని వివరముల కొరకు 91210 87421, 62817 66534 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన అన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మీ మండలం పరిధి లోని గ్రామాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులను గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారిని తప్పనిసరిగా ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ ఉచిత శిక్షణకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేలా చూడాలని, ఈ ప్రకటన గురించి మండలాల వారీగా ముమ్మర ప్రచారం నిర్వహించి పత్రికా ప్రకటనలు జారీ చేయవలసిందిగా ఆయన కోరారు.

## బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

**మేడ్చల్ :** హకీంపేట్ దాటిన తర్వాత కేటీఆర్ తో పాటు హరీష్ రావు మరియు పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ప్రతి ఒక్కరిని పోలీసులు అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలిచారు. పోలీసుల తీరుకు నిరసనగా కేటీఆర్ మరియు పార్టీ నేతలు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ గుండాలను, నగర బహిష్కరణ చేసిన రౌడీలను, పోలీసులు దగ్గరుండి కెసిఆర్ ఫామ్ హౌస్ మీదకి పంపుతున్నారు. కానీ, మా ఇంటికి నేను వెళ్తే నాతో పాటు మా పార్టీ సభ్యులను ఆపుతున్నారు. పోలీసులే దగ్గరుండి కేసీఆర్ ఇంటిపైన దాడికి తోవ చూపిస్తున్నారు. బారికేట్లు పెట్టి మరి కాంగ్రెస్ గుండాలను పంపుతున్నారు. కేసీఆర్ ఇంటి వరకు కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను, ఎమ్మెల్యేలను పంపిస్తున్నారు. పక్క జిల్లాల నుంచి వచ్చిన భారీ జనాలను కూడా కేసీఆర్ గారి ఇంటివరకు పంపిస్తూ మా పార్టీ నేతలను అడ్డుకుంటున్నారు. ఇదేక్కడి న్యాయం? కేసీఆర్ గారికి ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వం పోలీసు యంత్రాంగమే తీసుకోవాలి. ఆయన ఇంటిపై ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండం అవుతదని అన్నారు. ఆ తరువాత జరిగే పరిణామాలకి బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే వహించాల్సి వస్తుంది. లక్షల మంది రోడ్లపైకి వచ్చి శాంతిభద్రతల సమస్యగా మారకముందే పోలీసులు ప్రభుత్వానికి వంతపడడం ఆపాలి. పోలీస్ అధికారులు ఈరోజు కాంగ్రెస్ గుండాలకు దారి చూపించి తప్పుకుంటూ మంటే వదిలిపెట్టేదే లేదని అన్నారు.

# యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ లో ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా అరుదైన శాస్త్ర చికిత్స.

**ఖమ్మం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ డాక్టర్ కళా జితేందర్ జైన్ మాట్లాడుతూ గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో అత్యంత విషమ స్థితిలో ఉన్న 60 ఏళ్ల పేషేంట్‌కు, యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ కార్డియాలజీ మరియు పల్మోనాలజీ బృందాలు విజయవంతంగా 'మినిమల్లీ ఇన్వాసివ్ మిట్రాక్లిప్' ప్రొసీజర్‌ను చేసి ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించాయి.ఆ పేషేంట్ దాదాపు మూడు వారాలుగా వెంటిలేటర్ సపోర్ట్‌పై ఉన్నారు. అంతేకాకుండా, తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్ గుండె కవాటం సమస్యతో బాధపడుతున్నారు. దీనివల్ల ఆయనకు పదే పదే హార్ట్ ఫెయిల్యూర్ సమస్య ఎదురైంది. పేషేంట్ గుండెలోని మిట్రల్ వాల్వ్ సరిగ్గా మూసుకోకపోవడం వల్ల, రక్తం వెనక్కి ప్రవహించి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతోంది. పేషేంట్ యొక్క విషమ పరిస్థితి, ఊపిరితిత్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, డాక్టర్లు మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిని ఎంచుకున్నారు. ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండానే మిట్రల్ రిగర్గిటేషన్‌ను తగ్గించే ఈ మిట్రాక్లిప్



ప్రొసీజర్‌ను కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కళా జితేందర్ జైన్, కార్డియాలజీ బృందం, సీనియర్ కన్సల్టెంట్ క్లినికల్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ డాక్టర్ వి. నాగార్జున మాటూరు, క్రిటికల్ కేర్ బృందంతో సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా పూర్తి చేశారు. పేషేంట్ పరిస్థితి చాలా విషమంగా ఉండటం, తీవ్రమైన మిట్రల్ రిగర్గిటేషన్, ఊపిరితిత్తుల సమస్యలు ఉండటం,అలాగే కొన్ని వారాల పాటు వెంటిలేటర్ పైనే ఉండటం వల్ల ఇది చాలా సవాలుతో కూడుకున్న కేసు ఇలాంటి హై రిస్క్ పేషేంట్లకు, సాధారణ ఓపెన్ హార్ట్ సర్జరీకి బదులుగా మిట్రాక్లిప్ లాంటి మినిమల్లీ ఇన్వాసివ్ విధానం ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది. ఈ ప్రొసీజర్ విజయవంతం కావడంతో పేషేంట్ గుండె పరిస్థితి మెరుగుపడింది. అలాగే పెద్ద సర్జరీ వల్ల వచ్చే ప్రమాదాలను నివారించి, పేషేంట్ త్వరగా కోలుకునేలా చేయగలిగాము,అని అన్నారు. ఈ ప్రొసీజర్ తర్వాత,పేషేంట్ ఆరోగ్య పరిస్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపించింది. చికిత్స జరిగిన కేవలం నాలుగు రోజులకే ఆయనను హాస్పిటల్ నుండి విజయవంతంగా డిశ్చార్జ్ చేశారు. యశోద హాస్పిటల్స్ యొక్క మల్టీడిసిప్లినరీ విధానం, అత్యాధునిక ఇంటర్వెన్షనల్ కార్డియాక్ సామర్థ్యాలు, అలాగే కార్డియాక్, పల్మనరీ మరియు క్రిటికల్ కేర్ విభాగాల సమన్వయంతో అత్యంత సంక్లిష్టమైన, హైరిస్క్ గుండె పేషేంట్లకు సైతం మెరుగైన చికిత్స అందించగల సత్తాకు ఈ విజయమే ఒక నిదర్శనం అని అన్నారు.ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ప్రతి నెల 2వ,4వ బుధవారాలు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్స్ డి. బాలరాజు,డి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుమ్ముగూడెంలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుక..

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్ ) ఆధ్వర్యంలో ప్రముఖ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.పి.డి. వరరాజు ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవితం, సాహిత్య ప్రస్థానం, సామాజిక స్పృహ ప్రజా సమస్యలపై ఆయన చేసిన పోరాటాలను వివరించారు. కాళోజి తన రచనల ద్వారా సామాన్య ప్రజల కష్టాలను, ఆకాంక్షలను, సామాజిక అసమానతలను ప్రజల ముందుకు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన రచనల్లో తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, సంస్కృతి, సామాజిక చైతన్యం స్పష్టంగా ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి, అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తన జీవితాన్ని ప్రజా చైతన్యానికి అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు.




విద్యార్థులు కాళోజి నారాయణరావు జీవితం, సాహిత్యం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని, మంచి పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాసరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కాళోజి నారాయణరావు కి ఘనంగా నివాళులర్పించారు.

# ఇంటింటికి తిరుగుతూ నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులు.

**– పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి.**

**కారేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** గ్రామపంచాయతీ లో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని ఇందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పరిసరాల్లో నిల్వ నీటిని తొలగించడంతో పాటు ధీమో పాస్ పిచికారి చేస్తున్నట్లు బోటి తండా గ్రామ సర్పంచ్ బాదావత్ మంగీలాల్ పంచాయతీ కార్యదర్శి వెంకట్ సింగ్ అన్నారు. సింగరేణి మండలం బోటి తండా పంచాయతీలో బుధవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పంచాయతీలో ప్రతి ఇంటి పరిసరాల్లో దోమల నివారణ మందు పిచికారి చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఇందులో భాగంగా ఇటీవల బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ మందు స్ప్రే చేసినట్టు



తెలిపారు. ప్రధానంగా స్థానికులు తమ పరిసరాలు పరిశుభ్రత మంచిగా ఉంచుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. ఇండ్లలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.



చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ ట్రాక్టర్లు వేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారుతండ గ్రామ పంచాయతీ లో ఇంటింటికి తిరిగి డ్రై డే నిర్వహించడంతో పాటు నీరు ఆగి ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం, ధీమోపాస్ స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బదావత్ మంగీలాల్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి, ఆశ ఎంపీడబ్ల్యూ తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పత్తి పంట సాగు ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఖమ్మం ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు.

**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల పరిధిలోని లింగాల, జాస్తిపల్లి,ముచ్చర్ల గ్రామాలలో ఖమ్మం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు జాతీయ ఆహార భద్రత పథకం కాపాస్ కాంతి అధిక పత్తి ఉత్పాదక పథకం అధిక సాంద్రత,దగ్గర వరుసలలో పత్తి సాగుచేసిన ప్రదర్శన క్షేత్రాలను బుధవారం పరిశీలించారు.రైతులకు పలు సూచనలు చేశారు. అధిక సాంద్రత పత్తి సాగు ప్రయోజనాలను వివరించారు. ఈ పద్ధతిలో సుమారు ఎకరాకు 30-40 శాతం అధిక దిగుబడిని కూడా పొందే అవకాశ ముంటుందని తెలిపారు. కాయలన్నీ ఒకేసారి పగిలి సాధారణం కంటే అదనంగా 3 నుండి 4 క్వింటాళ్ళ వర కు దిగుబడి వస్తుందని అన్నారు. యంత్రీకరణకు అనుకూలంగా ఉంటుంద న్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో పత్తి తీత ఖర్చులు పెరగడం వలన అధిక సాంద్రత పత్తి సాగు యంత్రీకరణకు అనుకూలం అన్నారు. పత్తి ఏరే యంత్రం ద్వారా ఒకే సారి పత్తి ఏరుకోవచ్చుని దాని వలన కూలీల కొరత ఖర్చులు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు. పురుగుల తాకిడి నుండి రక్షణ లభిస్తుందన్నారు. ఒకే సారి పూత,కాయలు రావడం వలన పంట తొందరగా చేతకి వస్తుందని తద్వారా గులాబీ రంగు పురుగు తాకిడి నుండి బయటపడుతుందని




అన్నారు.రెండవ పంటకు అవకాశం ఉంటుందని, డిసెంబర్ లో పంటను తీసేసి రెండవ పంటగా నీటి వసతి ఉన్నచోట ఆరుతడి పంటలను సాగు చేసుకొని సుస్థిర దిగుబడులు పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతులు ఎలమద్ది యాదగిరి,స్వర్ణ అనంతరామయ్య, ఏఈఓ లు కె.శ్రీకాంత్, జి.దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ


పాగి వెంకన్న


చాపలమడుగు కోటేశ్వరరావు


బొమ్మెర ముత్యం

**ఖమ్మం సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఖమ్మం కలెక్టర్ ప్రాంగణంలో ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారుల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పాగి వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర ముత్యం, కోశాధికారిగా చాపలమడుగు కోటేశ్వరరావు లు ఓటింగ్ ద్వారా గెలుపొందారు. ఈ ఎన్నికలో ఖమ్మం జిల్లాలోని 22 మంది తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొని ఓటు వేయడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మునగాల వెంకటరత్నం, గౌరవ సలహాదారులుగా పమ్మి రవి, మిమిక్రీ సుధాకర్, కాల్వకట్ట జాన్, మేడ ముత్తయ్య, ఉపాధ్యక్షులుగా పరకాల అజయ్, కొమ్ము రమేష్, మిమిక్రీ భద్ర, సహాయ కార్యదర్శిగా వెంకట్ నకిరేకంటి, మాచర్ల కృష్ణ, పిడియాల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శిగా గోవింద గురవయ్య, మహిళా ప్రతినిధులుగా ఎంగల కుమారి, బీరెల్లి రమణ, కొండ్రు జ్యోతి, ముత్తమాల సునీత, కార్యవర్గ సభ్యులుగా బానోత్ రవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అత్యవసర ఆపరేషన్‌కు రూ.3 లక్షల ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే జారె




**దమ్మపేట సెప్టెంబర్ 09 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన మిరియాల రమాదేవి ఆపరేషన్‌కు అవసరమైన రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నుంచి ఎల్‌ఓసీ రూపంలో మంజూరు చేయించేందుకు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ చూపారు. రమాదేవి కుటుంబ సభ్యులు ఆపరేషన్‌కు సుమారు రూ.3 లక్షలు అవసరమవుతున్నాయని అంతటి ఖర్చును భరించే ఆర్థిక స్తోమత తమకు లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన ప్రభుత్వం నుంచి రూ.3 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌ఓసీ చెక్కును హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి రమాదేవి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు ఈ సందర్భంగా రమాదేవి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి నిమ్స్ ఆసుపత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న పలువురు బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన వైద్య సహాయాన్ని అందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని భరోసా కల్పించారు.



# ఏ ఐ టీ యు సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కంచర్ల జమలయ్య, కౌన్సిల్ సభ్యులుగా మండల రాజేశ్వరరావు ఎన్నిక.

- ఉద్యమాలనాయకులు కంచర్ల. మండలలకు మరిన్నిబాధ్యతలు.
- కూనంనేని సాంబశివరావు, ఎస్కే సాబీర్ పాషలకు కృతజ్ఞతలు.
- రామవరం పంజాబు గడ్డకు దక్కిన అరుదైన గౌరవం.


కంచర్ల జమలయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు


మండల రాజేశ్వరరావు రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు

**కొత్తగూడెం సెప్టెంబర్ 09 మీ వార్త ఆర్ సి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మునిసిపాలిటీ కార్పొరేషన్ 18వ డివిజన్ ప్రాంతానికి చెందిన కంచర్ల జమలయ్య, గత కొంత కాలం నుండి కమ్యూనిస్టు పార్టీ క్రియాశీల సభ్యులు గా ఆటో వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులుగా ఆటో కార్మికుల హక్కుల సాధన కోసం అజరామరమైన పోరాటాలు సాగిస్తూ, పాత మున్సిపాలిటీ 8, వార్డు కౌన్సిలర్ గా ఎన్నికై వార్డు పరిధిలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ నేర్పిస్తూ, వార్డులో అనారోగ్య పీడితులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, వైద్య సహాయం అందిస్తూ ఎప్పటికప్పుడు తన వార్డు సమస్యలను పరిష్కరిస్తూ రోడ్లు కాలువలు వీధి దీపాలు వార్డును సుందరంగా తీర్చిదిద్దిన కంచర్ల జమలయ్య కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల బాధ్యులుగా మహిళా సంఘాల మిడ్ డే మిల్స్ కార్మికుల పక్షాన అనేక పోరాటాలలో భాగస్వామిగా పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్న కంచర్ల జమలయ్యకు కొత్తగూడెం కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా అంచలంచలుగా ఎదిగారు. అదే ప్రాంతానికి చెందిన మండల రాజేశ్వరరావు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులుగా సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన అనేక రకమైన పోరాటాలలో పనిచేసిన మండల రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యవర్గ సభ్యులుగా రామవరం బ్రాంచి ఆరు డివిజన్లో కార్యదర్శిగా బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఏఐటిసి వర్కర్స్ యూనియన్ ఇచ్చిన అనేక పోరాటాలలో పనిచేసిన మండల రాజేశ్వరరావు సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో కంచర్ల జమలయ్య, మండల రాజేశ్వరరావులకు వారి పోరాటపటిమను గుర్తించిన కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ, కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగినది, తన శ్రమను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ, కౌన్సిల్, సభ్యునిగా బాధ్యతలు అప్పజెప్పిన కార్మిక సంఘానికి వారు సంయుక్త ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ శక్తి మేరకు పనిచేస్తానని మా ఎదుగుదలకు సహకరించిన కమ్యూనిస్టు పార్టీకి, రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష ప్రోత్సాహంతో ఇంత వాడినైనానని వారి ప్రోత్సాహంతో ప్రజాసంఘాలను పార్టీని మున్ముందు బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావుకు సాబీర్ పాష కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏఐటిసి రాష్ట్ర కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన కంచర్ల జములయ్య, మండలరాజేశ్వరరావులకు రామవరం బ్రాంచ్ సిపిఐ కార్యదర్శి మర్రి గోపికృష్ణ ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు వేగవంతం చేయాలి.

- ముక్కోటి ఏకాదశి నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు పూర్తి చేయాలి.
- గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి గోదావరి ఘాట్,అభివృద్ధి నిర్మాణ పనులు సిద్ధం చేయాలి.
- ఐ టి డి ఏ పీవో బి.రాహుల్.





**భద్రాచలం సెప్టెంబర్ 09 మన మీ వార్త:** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం పునరుద్ధరణ పనులు వేగవంతం చేసి ముక్కోటి ఏకాదశి నాటికి ఉత్తర ద్వార దర్శనం పనులు అలాగే గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి గోదావరి ఘాట్ అభివృద్ధి పనులు భక్తులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు పూర్తిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సూచించిన ప్రకారము అలాగే దేవస్థానం ఆగమ శాస్త్రం పండితులు సూచించిన విధంగా దేవాలయం అభివృద్ధి పనులు అగ్రిమెంట్ ప్రకారం అనుకున్న సమయం కంటే ముందుగానే సంబంధిత కాంట్రాక్టర్స్ , ఆర్కిటెక్చర్లు సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా దర్శనం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఐటీడీఏ ఈ ఈ మధుకర్, దేవస్థానం డి ఈ రవీందర్రావు, ఆర్కిటెక్చర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎఖీఇఅ 2026

భారత్ తొలిసారిగా అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఎఖీఇఅ 2026 ఏడో ఎడిషన్ సెప్టెంబర్ 25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుంది.35కు పైగా దేశాల నుంచి 1,500 మందికి పైగా ప్రతినిధులు, డెవలపర్లు, పెట్టుబడిదారులు, విధాన రూపకర్తలు, టెక్నాలజీ సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఏఐ, ప్రాప్‌టెక్, సుస్థిర అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భవిష్యత్ నగరాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.భారతీయ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను ప్రపంచ మార్కెట్లు, పెట్టుబడిదారులతో అనుసంధానించడమే సదస్సు ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ సదస్సుతో పాటు ప్రాప్‌టెక్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో కూడా నిర్వహించనున్నారు.

## వేములవాడలో భక్తజన సంద్రం:

**బద్ది పోచమ్మకు ఘనంగా బోనాలు..**

**1.18 లక్షల మంది భీమేశ్వరుడి దర్శనం**

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. సోమవారం నుంచి దాదాపు 1,18,776 మంది భక్తులు శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.అదేవిధంగా అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ సన్నిధి మహిళా భక్తులతో కిటకిటలాడుతోంది. నిన్న ఉదయం ప్రారంభమైన రద్దీ అర్ధరాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగగా, భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళా భక్తులు అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలు, ఒడిబియ్యం, చీర-సారె, బెల్లం, సాక, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు.బద్ది పోచమ్మను లక్ష మందికి పైగా దర్శించుకుంటారని అధికారులు అంచనా వేశారు.అధికారుల నిరంతర పర్యవేక్షణ-పటిష్ట బందోబస్తు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప్ నవీన్ కుమార్ క్షేత్రస్థాయిలో ఉంటూ ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.?క్యూలైన్లు, బోనాల సమర్పణ ప్రాంగణాలు, పట్నాలు, నైవేద్యాల సేకరణ కేంద్రాల వద్ద తోపులాటలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

## నేరాల నియంత్రణ కోసం డ్రోన్ నిఘా

**నెల్లూరు:** జిల్లా వ్యాప్తంగా పోలీసులు నేరాల నియంత్రణ కోసం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ డ్రోన్ నిఘాను నిర్వహిస్తున్నారు. పట్టణ, గ్రామ శివారు, సముద్ర తీర ప్రాంతాలలో ఆధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో జూదం, మద్యం సేవించడం తదితర నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి డ్రోన్ పర్యవేక్షణను మరింత విస్తృతంగా అమలు చేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## వంట గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు



**హైదరాబాద్** వంటగ్యాస్ బుకింగ్ గడువును తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది గ్రామీణ ప్రాంతాల్లో రీఫిల్ బుకింగ్ గడువును 45 రోజుల నుంచి 25 రోజులకు తగ్గిస్తున్నట్లు కేంద్రమంత్రి సురేశ్ గోపీ వెల్లడించారు. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్పీజీ సరఫరాపై పడిన ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని గతంలో దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పు చేసింది. ఆ మార్పుల ప్రకారం రీఫిల్ బుకింగ్ మధ్య గడువు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులుగా నిర్ణయించారు. అయితే ప్రస్తుతం ఎల్పీజీ సరఫరా పరిస్థితులు మెరుగుపడటంతో పాటు రీఫిల్ పెండింగ్ బాకీలు బ్యాక్‌లాగ్ కూడా గణియంగా తగ్గడంతో ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణ ప్రాంతాలతో సమానంగా 25 రోజులకు ఒకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. తక్షణమే అమల్లోకి:అయితే దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో తీసుకువచ్చిన ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ.. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ కు ఆదేశాలు జారీ చేసింది.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

**ముగ్గురు పెడ్లర్లు అరెస్టు**

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్విస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామీలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామీని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లాడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృషాంక్ అన్నారు. రహదారులు గుంతలుగా మారడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బి ఆర్ ఎస్ నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీ గణేష్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కెసిఆర్ కు రాజీనామాలు కొత్త కావని, వెయ్యి రోజుల రేవంత్ రెడ్డి పాలన విఫలం చెందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సూచించారు.

## తెనాలి రూరల్ పోలీసుల నిఘాతో భారీ గంజాయి విక్రయ, వినియోగ ముఠా గుట్టురట్టు

**9 మంది నిందితుల అరెస్ట్ – 1.3 కేజీల గంజాయి స్వాధీనం**

**గుంటూరు** తెనాలి రూరల్ పోలీసుల సమర్థవంతమైన నిఘా, పక్కా సమాచార సేకరణతో అక్రమంగా గంజాయిని కొనుగోలు, విక్రయాలు మరియు వినియోగానికి పాల్పడుతున్న 9 మంది నిందితుల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి వివిధ ప్యాకెట్లలో ఉన్న మొత్తం 1 కేజీ 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
తెనాలి డిప్యూటీ తహశీల్దార్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పోలీసులు ఈ ప్రత్యేక దాడులు నిర్వహించారు.

**మొదటి దశ అరెస్ట్ – నందివెలుగు జంక్షన్**

సోమవారం సాయంత్రం 6.00 గంటలకు, తెనాలి మండలంలోని నందివెలుగు జంక్షన్ వద్ద బ్రిడ్జి కింద గంజాయి విక్రయాలు, సేవనం జరుగుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ??ఈ సమాచారంతో తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎాఇ. నాయబ్ రసూల్, ఎస్.ఐ ఐ. ఆనంద్, తెనాలి డిప్యూటీ తహశీల్దార్ వీర్వోలు ఓబా ప్రసాద్, ఎఖీలు గుంపెన నాగరాజు, కొత్త జార్జి థామస్ సమక్షంలో పోలీసులు దాడి నిర్వహించారు. దాడిలో గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న ం1 నుంచి ం5, ం8, ం9 వరకు మొత్తం 7 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

**రెండో దశ అరెస్ట్ – గుంటూరు సప్లయర్లు**

అరెస్ట్ చేసిన నిందితులను విచారించగా, గంజాయిని గుంటూరుకు చెందిన వ్యక్తుల ద్వారా కొనుగోలు చేసి తెప్పిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెల్లడించారు.
నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం గుంటూరు టౌన్లోని చుట్టుగుంట ప్రాంతంలో పోలీసులు దాడి నిర్వహించి ప్రధాన సప్లయర్లు అయిన ం6, ం7 నిందితులను అరెస్ట్ చేశారు.

## జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ లోని కళింగ కల్చరల్ సెంటర్ లో ఏర్పాటైన జాతీయ చేనేత, పట్టు వస్త్రప్రదర్శనను నగర సామాజికవేత్త సుషిల బొకాడియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడి హాల్లో ఉన్న చేనేతకారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసు కున్నారు. నిర్వాహకులు జయేషుప్తా మాట్లాడుతూ..ఈ ప్రదర్శన దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పుత్తులను అందుబాటులో ఉంచారన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందన్నారు.

## అంబేద్కర్ నగర్లొ బీఆర్ఎస్ ముగింపు కార్యక్రమం

బి ర్ ఎస్ ఆఫీస్థానం ఇచ్చిన పిలుపు మేరకు ఎల్లారెడ్డి నగర్ డివిజన్ లోని అంబేద్కర్ నగర్ లొ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగిందిమాజీ శాసనసభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ దేదీప్యా రావు సమరభేరి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 22జీ ఉనీ ను వెంటనే రద్దు చేయాలనీ. గత 7 రోజులుగా డివిజన్ లోని వివిధ బస్తిలలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.22ం ఉనీ కు వ్యతిరేకం గా నిరసన కార్యక్రమం చేపట్టిన రిజిస్ట్రేషన్ లు ఆగిపోవడం వలన పేదలు ఎంతో నష్ట పోటీన్నారు. అభివృద్ధి కుంటూ పడుతుంది. వెంటనే ఉనీ ను రద్దు చేయక పోతే మా పోరాటం ఇంకా ఉధృతం చేస్తామని, పేదలకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం చేస్తామని అన్నారు. నిన్న అసెంబ్లీ వద్ద ఎతీబ నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగ ఖండిస్తున్నాము. ప్రతి పక్షాలు అడిగే ప్రశ్నలకు జవాబులు ప్రభుత్వం దగ్గర లేక పోవడం వల్ల ఇదంతా నాటకం అదిస్తున్న ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక ఎతీబ నాయకులు విజయ్ మరియు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు.

## శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఈరోజు ములకలపల్లి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



**ములకలపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** తాళ్ళపల్లి పంచాయతీ, రింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కిసరి కావ్య అకాల మరణం చెందగా, వారి నివాసానికి చేరుకోని భౌతికదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. అనంతరం చౌటిగూడెం గ్రామానికి చేరుకోని, రేపు జరగబోయే ఊకే శిరీష పెద్దకర్మ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అవసరమైన సహాయ సహకారాలను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర ప్రభాకర్ రావు, మాజీ జెడ్ పి టి సి బత్తుల అంజి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ కోఆర్డినేటర్ సురభి రాజేష్ ,స్థానిక సర్పంచులు కొమ్మురాజు శ్రీనివాసు, మడకం రవి, తానం పద్మ, మాజీ ఎంపీపీ కేసర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కేసరి శ్రీను, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్తి సుమిత్, యూత్ మండల అధ్యక్షులు కోడేమి వంశీ, ఎస్సీ సెల్ మండల చైర్మన్ రవి,, అడ్వకేట్ ఊకే రవి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాక రమేష్, ఊకే లక్ష్మణ్, కొండ్రు అనిల్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్ దరఖాస్తులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అర్హుల ఓట్లు తొలగింపుకి గురి కావద్దు

**కారేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి గ్రామపంచాయతీ లో సర్ (స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్) కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామ సభను జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ బుధవారం తనిఖీ చేశారు. సర్ సర్వే సందర్భంగా వచ్చిన అభ్యంతరాలపై ఎలక్షన్ కమీషన్ ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు జారీ చేసివాటి నివృత్తి కోసం బూత్ లవారిగా గ్రామసభలు నిర్విహిస్తున్నారు. ఎలక్షన్ కమీషన్ నోటీసులు అందుకున్న ఓటర్లు నోటీసులో తెల్పిన అభ్యంతరాలపై తగు పత్రాలుసమర్పించాల్సి ఉంటుంది. అభ్యంతరాల పరిశీలన కార్యక్రమాని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అధికారులతో పలు సూచనలు చేశారు. అర్హులైన ఓటరు పేరును ఎట్టి పరిస్థితిలోను తొలగింపుకు గురికావద్దన్నారు. అభ్యంతరాల పరిశీలనలో మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు గ్రామసభకు వచ్చి తగు పత్రాలు సమర్పించేలా బీఎల్వో లు చైతన్యం చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్ కమీషన్ వెబ్ సైట్ లో ఆన్ లైన్ చేయాలని ఆదేశించారు. ఆడినల్ కలెక్టర్ వెంట ఎంపిడీవో పద్మ, సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్, కార్యదర్శి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



## పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలి.





**– జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి ప్రమీల.**

**కామేపల్లి సెప్టెంబర్ 09 మీ వార్త ప్రతినిధి:** గర్భిణీలు, బాలింతలు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి ఏ.ప్రమీల అన్నారు. బుధవారం కామేపల్లి మండలం కొత్త లింగాల 1 అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా మహిళా సంక్షేమ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం, పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమ మాట్లాడుతూ సెప్టెంబర్ 8 నుండి అక్టోబర్ 8 వరకు ఈ పోషణ మాసం కార్యక్రమాలను ప్రతి అంగన్వాడి, మండల స్థాయిలో జరిపి ప్రజల్లో పోషకాహార ప్రాధాన్యతను వివరించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న న్యూట్రీ గార్డెన్ ను చూసి అన్ని అంగన్వాడీలలో ఇదే విధంగా గార్డెన్ ను అభివృద్ధి చేసుకుని వాటిలో పండించే మందులు లేని ఆకుకూరలు, కూరగాయలు సెంటర్ లో వండే వంటల్లో వాడుకోవాలని సూచించారు.అంగన్వాడి కేంద్రంలో పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేస్తూ వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, చిరు ధాన్యాలు,పోషక పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ బి.వరలక్ష్మి, స్కూల్ హెడ్మాస్టర్ డి.మల్లిక, టీచర్ శ్రీదేవి, డాక్టర్ రిషిత, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు, ఏ ఎన్ ఎం ముంతాజ్, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయిదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం మండలంలో కలపాలని వినతి.

**– కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి వినతి పత్రం సమర్పించిన భద్రాచలం కాంగ్రెస్ నాయకులు.**



**భద్రాచలం సెప్టెంబర్ 09 మన మీ వార్త:** భద్రాచలం మండలంలో గతంలో ఉన్న అయిదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం మండలంలో విలీనం చేయాలని కోరుతూ రాష్ట్ర పెతిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన భద్రాచలం మండలంలోని ఏటపాక, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, గుండాల, పిచుకలపాడు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలం మండలం, తెలంగాణ రాష్ట్రంలో కలిపేలా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్యులను కోరారు. అలాగే స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆయా ఐదు గ్రామపంచాయతీల సర్పంచ్‌లతో ఏకగ్రీవ తీర్మానం చేయించి, ఆ తీర్మానంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిసి వినతి పత్రం సమర్పించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కోరారు.
ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న పరిపాలనా సమస్యలు, అభివృద్ధి లోపాలు, ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను మంత్రివర్యులకు వివరించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అయిదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలం మండలంలో విలీనం చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ అంశంపై తగిన విధంగా కృషి చేస్తామని, భద్రాచలం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పెతిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ తో పాటు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతిరేల రవికుమార్, రత్నం రమాకాంత్, వెంకట్ రెడ్డి, తిరుపతి రావు, చిట్టిబాబు, నర్రా రాము, గాడి విజయ్, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.